శాస్త్రీయ విద్యావిధానంతోనే దేశప్రగతి

- అందరికీ విద్య..ఉపాధి కోసం ఐక్య పోరాటం
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ దిశానిర్దేశం
- మోడీ సర్కారు విధానాలపై సమరభేరి
- రైతాంగం స్ఫూర్తితో ఎన్ఇపిపై ఉద్యమం
- హైదరాబాద్‌లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ మహాసభ విజయవంతం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో ఉన్న ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అఖిల భారత మహాసభ జయప్రదమయ్యాయి. 634 మంది ప్రతినిధులు, 68 మంది కేంద్ర కమిటీ సభ్యులు, 20 మంది పరిశీలకులు కలిపి మొత్తం 722 మంది పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు విద్యారంగ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. చివరిరోజు శుక్రవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ శ్రేణుల్లో ఈ మహాసభలు నూతనోత్తేజాన్ని నింపాయి. వివిధ రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ఎలాంటి ఉద్యమాన్ని నిర్మించాలనే దానిపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు. విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు సామ్రాజ్యవాదం, మతోన్మాదం, మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలపై 36 తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

'విశాల భారత దేశమంతటా ఎస్ఎఫ్ఐదే విజయబావుటా, ఇంక్విలాబ్ జిందాబాద్, ఎస్ఎఫ్ఐ జిందాబాద్, అప్ అప్ సోషలిజం, డౌన్ డౌన్ క్యాపిటలిజం, జీనా హైతో మర్‌నా సీకో... కదం కదం పర్ లడ్‌నా సీకో, బిజెపి, ఆర్ఎస్ఎస్, ఎబివిపి ముర్దాబాద్' అంటూ ప్రతినిధులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. శాస్త్రీయ విద్యావిధానంతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని మహాసభ దిశానిర్దేశం చేసింది. కేరళలో అమలవుతున్న ప్రత్యామ్నాయ విద్యావిధానం దేశంలో అమలు చేయాలని కోరింది. అందరికీ విద్య...

అందరికీ ఉపాధి కోసం ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చింది. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రీకరించి పనిచేయాలనీ, వారిని కదిలించి ఉద్యమించడమే లక్ష్యంగా నిర్దేశించుకోవాలని మహాసభ పిలుపునిచ్చింది. ప్రభుత్వ పాఠశాలలు రోజురోజుకు కునారిల్లుతున్నాయి. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల సమస్యతో సతమతమవుతున్నాయి. వాటి పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విద్యారంగంతోపాటు విద్యార్థి వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని నిర్ణయించింది. ప్రశ్నించే వారిపై నిర్బంధం ప్రయోగిస్తున్నది. విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామిక విలువలను కాలరాస్తున్నది. ముఖ్యంగా రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)-2020ని రద్దు చేయాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచేలా ఉద్యమించాలని పిలుపునిచ్చింది. అది అమలైతే విద్యారంగంలో అసమానతలు పెరుగుతాయనీ, డ్రాపౌట్ రేటు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. పేద విద్యార్థులు, అమ్మాయిలు ఉన్నత చదువులకు దూరమవుతారని తెలిపింది. విద్యా ప్రయివేటీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణ అవుతుందంటూ ప్రకటించింది. మూఢవిశ్వాసాలను పెంచేలా, మనువాద, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ఎన్ఈపీలో చేర్చింది. దానివల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం కొరవడడంతోపాటు సృజనాత్మకంగా ఆలోచించే అవకాశం లేకుండా పోయే ప్రమాదమున్నది. అందుకే రైతాంగం స్ఫూర్తితో ఎన్ఈపీని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈ అంశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

మొదటి రోజు నుంచి ఉత్సాహమే...

ఈనెల 13న ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ హైదరాబాద్‌లోని ఓయూలో ప్రారంభమయ్యాయి. అదేరోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి పీపుల్స్ ప్లాజా వరకు విద్యార్థుల ప్రదర్శన సాగింది. అనంతరం నిర్వహించిన బహిరంగసభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరై విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. అదేరోజు సాయంత్రం ఆరు గంటలకు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియం వద్ద ఎస్ఎఫ్ఐ జెండాను ఆ సంఘం అఖిల భారత అధ్యక్షులు విపి సాను ఆవిష్కరించారు. నాయకులు, ప్రతినిధులు అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె చంద్రు మహాసభను ప్రారంభించారు. ఆ తర్వాత కార్యకలాపాలు, నిర్మాణ నివేదికను ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ ప్రవేశపెట్టారు. రెండోరోజు ఈనెల 14న ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఎంఎ బేబీ, నీలోత్పల్ బసు, వై వెంకటేశ్వరరావుతోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని సౌహార్ధ సందేశమిచ్చారు. మూడోరోజు ఈనెల 15న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, బంగ్లాదేశ్, క్యూబా, పాలస్తీనా నుంచి విద్యార్థి సంఘాల నాయకులు హాజరై సందేశమిచ్చారు. వివిధ దేశాల నుంచి నాయకులు వీడియో సందేశాన్ని పంపారు. అయితే మొదటి రోజు నుంచే విద్యార్థులు, ప్రతినిధుల్లో ఉత్సాహం వచ్చింది. చివరిరోజు శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ తర్వాత మహాసభ ముగిసింది.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టియుఎంహెచ్ఇయు నేతలు

మా సమస్యలు పరిష్కరించండి

- కుటుంబ సంక్షేమ కమిషనర్‌కు టియుఎంహెచ్ఇయు వినతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంట్రాక్ట్ ఎంపిహెచ్ఎ, ఏఎన్ఎంల పని భారం తగ్గించాలనీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టియుఎంహెచ్ఇయు) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియోద్దీన్, రాష్ట్ర కోశాధికారి ఎ.కవిత నేతృత్వంలో నాయకులు కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతామహంతికి వినతిపత్రం అందజేశారు. ప్రతి కార్యక్రమానికి రిజిస్టర్ చొప్పున 32 రిజిస్టర్లను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించడం పెనుభారంగా మారిందని తెలిపారు. ప్రతి ప్రాథమిక కేంద్రంలో ఆన్‌లైన్ నమోదుల బాధ్యతను డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అప్పగించి ఏఎన్ఎంలను తప్పించాలని కోరారు. రాత్రి వేళల్లో ఉద్యోగులు, సూపర్ వైజర్లు రిపోర్టుల కోసం ఇబ్బంది పెట్టకుండా ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఎంపీహెచ్ఏ (ఎఫ్)ల సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఏఎన్ఎంలకు పదోన్నతులు కల్పించాలనీ, నిలిచిపోయిన అదనపు ఇంటి భత్యం పునరుద్ధరించాలనీ, ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల అద్దె బకాయిలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటి నిర్వహణ కోసం ఏడాదికి రూ.50 వేలు విడుదల చేయాలని కోరారు. ప్రతి నెలా వ్యాక్సిన్ కిట్ అలవెన్సులు చెల్లించాలనీ, క్షేత్ర సిబ్బందిని పల్లె, బస్తీ దవాఖానాల నిర్వహణ బాధ్యతను అప్పగించడం సరికాదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రతి నెలా వేతనాలు చెల్లించాలనీ, ప్రతి రెండు, మూడు సబ్ సెంటర్లకు ఎంపీహెచ్ఎస్, హెచ్‌వీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ, కాంట్రాక్ట్ ఎంపీహెచ్ఏ (ఎఫ్) లకు బదిలీల సౌకర్యం కల్పించాలనీ, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర నాయకులు అన్నాంబిక, సుజన, సరోజ, నర్మదా, అరుణ, జమున రాణి, వేణుగోపాల్, పుష్పలత, సుగుణ, పద్మ, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- మంత్రి గంగుల కమలాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో 90 వేల మంది రైతుల నుంచి రూ.10,500 కోట్ల విలువ చేసే 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో 50.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించామనీ, వీటి కోసం 13 లక్షల గన్నీ బ్యాగులను ఉపయోగించామని చెప్పారు. మరో ఎనిమిది లక్షల బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. సేకరించిన ధాన్యానికిగాను రైతులకు రూ.8,576 కోట్లను చెల్లించామన్నారు. గతేడాది కన్నా డిమాండ్ అధికంగా ఉండడంతో ప్రయివేటు వ్యాపారులుసైతం కనీస మద్దతు ధరను చెల్లించి కొనుగోలు చేశారనీ, ప్రభుత్వం గతేడాది కన్నా అధికంగా సేకరించిందని తెలిపారు.

డ్రగ్స్ కేసులో రకుల్‌ప్రీత్‌కు ఇడి నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టాలీవుడ్ డ్రగ్స్ కేసులో ప్రముఖ సినీనటి రకుల్‌ప్రీత్ సింగ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో గతేడాది సెప్టెంబర్ 3న ఇడి విచారణకు రకుల్ హాజరైంది. అయితే అనివార్య కారణాలతో ఆమెను పూర్తిస్థాయిలో ఇడి విచారించలేకపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మరోసారి రకుల్‌కు నోటీసులు జారీ చేశారు. ఇదే కేసులో గతంలో సినీ ప్రముఖులు పూరీ జగన్నాథ్, రవితేజ, ఛార్మి, రానా దగ్గుబాటి, ముమైత్‌ఖాన్, నందు, తనీష్, నవదీప్‌లను ఇడి విచారించింది.

సమ్మె మరింత ఉధృతం

- సివిల్ సప్లైస్, జిసిసి హమాలీ వర్కర్స్ జెఎసి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమ్మెను మరింత ఉధృతంగా కొనసాగించనున్నట్టు తెలంగాణ సివిల్ సప్లైస్ హమాలీ వర్కర్స్ జెఎసి (సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు) ప్రకటించింది. 2022, 2023 సంవత్సరాలకు సంబంధించి ఎగుమతి, దిగుమతి ధరలపై రేట్లపై జరిగిన ఒప్పందం ప్రకారం... నూతన రేట్లను ఎరియర్స్‌తో సహా చెల్లించాలనీ, హమాలీ కార్మికులందరికీ ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని జెఎసి ఆధ్వర్యంలో డిసెంబర్ 14 నుంచి సమ్మె కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సివిల్ సప్లై కమిషనర్ ఆహ్వానం మేరకు జెఎసి నాయకులు వంగూరి రాములు, పాలడుగు సుధాకర్ (సిఐటియు), కె.సూర్యం (ఐఎఫ్‌టియు) చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్, కూలి రేట్లకు సంబంధించి ఆర్థిక శాఖ తుది జిఒను రెండు రోజుల్లో ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, డిసెంబర్ 17 లేదా 19న ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేస్తామనీ, తక్షణమే సమ్మె విరమించాలని కోరారు. జెఎసి నాయకులు మాట్లాడుతూ.. జిఒ విడుదల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అయితే 12 నెలలు గడిచినా రేట్ల అమలు జరగకపోవడంతో రెండు నెలల ముందే సమ్మె నోటీసు, వినతులు ఇచ్చినా ప్రభుత్వ పట్టించుకోలేదని ఆక్షేపించారు. సమ్మెకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని తెలిపారు. తక్షణమే జిఒ విడుదల చేయాలనీ, కూలి రేట్లను 2022 జనవరి నుంచి ఏరియర్స్‌తో సహా చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'టిబి' పరీక్ష విధులను రద్దు చేయాలి

- రెండో రోజూ ఆశాల ధర్నా
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు చేపట్టిన 48 గంటల నిరవధిక ధర్నాలో భాగంగా రెండోరోజు శుక్రవారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలిపారు. టిబి పరీక్షకు సంబంధించి తెమడ (స్ఫుటమి) సేకరణ విధులను రద్దు చేయాలని, స్పెషల్ - ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగా నిర్వహిస్తున్న సర్వేలకు, ఇతర కార్యక్రమాలకు అదనంగా పారితోషికాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికీ తిరిగి ఆశాలు సర్వే చేయాలని అధికారులు చెబుతున్నారని, డబ్బులేమీ లేవని, ఉచితంగా చేయాలంటున్నారని తెలిపారు. కష్టం చేయించుకుని డబ్బులు ఇవ్వకపోతే ఎలా బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం అమలు చేసేవరకు.. ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్టు ఇక్కడా ఫిక్స్‌డ్ వేతనం రూ.10,000 చెల్లించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్

ఎదుట ధర్నా నిర్వహించారు. వంటావార్పు చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిర్మల్‌లోనూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. మంచిర్యాలలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని, ఈ లోపు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, అదనపు పనులకు అదనపు పారితోషికం చెల్లించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతపత్రాన్ని అందించారు. ఆశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. మేడ్చల్ జిల్లాలో కమలానగర్ సిఐటియు కార్యాలయం నుంచి ఇసిఐఎల్ చౌరస్తా వరకు ఆశా కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆశా కార్మికులను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పారితోషికం మాకు వద్దు.. కనీస వేతనం కావాలి' అని ఆశా కార్యకర్తలు నినదించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆశా యూనియన్ అధ్యక్షులు ఏ. హేమలత పాల్గొన్నారు.

టిఆర్ఎస్ ఎమ్మెల్యే రోహిత్‌కు ఇడి నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులకు పట్టించిన ఘటనలో కీలకంగా వ్యవహరించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మనీలాండరింగ్ చట్టం కింద శుక్రవారం ఇడి నోటీసులు జారీచేసింది. ఈనెల 19న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. వ్యాపార లావాదేవీలపై రోహిత్‌రెడ్డిని విచారించనున్నట్లు సమాచారం. 2014 నుంచి జరిపిన ఆర్థిక లావాదేవీలు, కంపెనీల వ్యవహారంపై ఇడి ఆయన్ను ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇడి నోటీసులపై ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి స్పందించారు.

ఎమ్మెల్యేలకు ఎర వేసిన బిజెపి బండారం బయటపెట్టినందుకే కక్షపూరితంగా ఇడి నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ఇడి అధికారులు నా బయోడేటా అడగటం ఆశ్చర్యంగా... విచిత్రంగా ఉందన్నారు.. నాకు నోటీసు వస్తుందని ముందే ఎలా తెలుసో బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇడికి భయపడేది లేదని, న్యాయవాదులతో చర్చించి నోటీసుపై తగిన సమాధానం ఇస్తానని తెలిపారు. నీతిమంతులైతే బిఎల్ సంతోష్, తుషార్ విచారణకు రావాలని రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE XXIV ADDL. CITY CIVIL & SESSIONS JUDGE AT BENGALURU
O.S No. 7722/2014 (CCH-6)

PLAINTIFFS: Muni Reddy & Ors. S/o. Late Rama Reddy, aged about 64 years, R/at. Honganahalli, Begur Hobli, Bangalore South Taluk.

-V/s-

DEFENTANTS: Yashodamma & Ors.

SUMMONS TO THE DEFENDANT NO. 8, 12 & 14

To, 1. **Sri G. Manohar Babu,** S/o. G. Munirathnam Naidu, aged about 56 years, R/at 22/188, Malikarjuna Colony, Kattam Enchi Road, Chittor. **2. Sri Muttya Shivaram Babu,** S/o. Late M. Veeraiah, aged about 62 years, R/at. No. H-31, 2nd Floor, Madhunagar, Hyderabad. **3. Sri Pamarthi Ramarao,** S/o. Late. Venkatappaiah, aged about 86 years, R/at. Bharath Nagar, Vijayawada.

Whereas the above-named Plaintiffs has instituted a suit against you for declaring the Plaintiffs as owners to the suit Schedule-A and B properties and also to declare the sale deed dated 24.08.1998 executed by the 2nd defendant representing himself to be the GPA holder of the plaintiffs, in favour of the 1st defendant with respect to suit Schedule A and B properties as null and void and not binding on the plaintiffs and other reliefs.

You are hereby summoned to appear before this Hon'ble court on **17/01/2023 at 11.A.M** in person or through advocate/pleader to act for you in the above case and answer the questions to the same. If you fail to appear, the same will be dealt with, heard and decided in your absence.

SCHEDULE 'A'

All that piece and parcel of property bearing survey No.55/6B, situated at Haralakunte Village, Begur Hobli, Bangalore South Taluk, measuring 0-39 guntas and bounded as follows: **East by:** Property of N. Ramaiah, **West by :** Property in Sy. No.55/6A belonging to R. Manjunatha Reddy and R. Shivakumar, **North by:** Property of Venkataramanareddy, **South by:** Property of the Vendors.

SCHEDULE 'B'

All that piece and parcel of property bearing Survey No.53/1A, situated at Haralukunte Village, Begur Hobli, Bangalore South Taluk, measuring 22 guntas and bounded as follows: **East by**: Property of the Vendors, **West by:** Property of Koramangala Muni Reddy, **North by:** Property in Sy. No.55/7, Land of Patel Gundappa, Narayana Reddy, S. Narayana Reddy and Bikkis Muni Reddy, **South by:** Property in Sy. No.53/2.

Given under my hand and seal of the court, this the 15/12/2022.

By order of the court, Assistant Registrar, City Civil Court, Bangalore.

Advocate for Plaintiff No.1 & 2
B.A. Sujatha, Kesvy & Co.
#7/3, 'E' Block, 1st Floor, Unity Building, JC Road, Bengaluru-560002.

పాత పెన్షన్ విధానాన్ని పరిశీలిస్తాం

- ఎన్ఎంఒపిఎస్ నేతలకు సిఎం కెసిఆర్ హామీ

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ఎంఒపిఎస్ నేతలకు భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఢిల్లీలో కెసిఆర్‌ను నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ, తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ కలిశారు. రాష్ట్రంలో 2004 నుంచి నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 1.70 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు దేశ వ్యాప్తంగా ఉన్న 84 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక భద్రత లేకుండా ఉన్న సిపిఎస్‌ను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం అమలుపై భారత రాష్ట్ర సమితి పరంగా జాతీయ స్థాయిలో నిర్ణయం తీసుకోవాలని కోరింది. దేశంలో ఇటీవల జాతీయ పార్టీలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జార్ఖండ్ ముక్తి మోర్చా, సిక్కిం క్రాంతి కారి మోర్చా, జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌ఘడ్ వంటి పార్టీలు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాయని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి కూడా ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. దేశ వ్యాప్తంగా సిపిఎస్ విధానాన్ని అధ్యయనం చేసి పాత పెన్షన్ విధానం అమలుపై పార్టీ పరంగా విధాన నిర్ణయం తీసుకునేలా పరిశీలిస్తామంటూ కెసిఆర్ హామీ ఇచ్చారని తెలిపారు.

పెన్షన్లకు ఇబ్బంది లేకుండా చూడాలి

- అధికారులతో మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి సమీక్ష

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆసరా పెన్షన్లకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకరరావు అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అభయ హస్తం, వడ్డీ లేని రుణాలు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన వంటి వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధుల లెక్క తేల్చాలనీ, వాటిని రాబట్టడం కోసం ఆయా శాఖల స్థాయిలో అధికారులు కృషి చేయాలని చెప్పారు. ఆయా పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులపై శుక్రవారం మంత్రులు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ఢిల్లీలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇటీవల మంజూరు చేసిన ఫ్లడ్ డ్యామేజి, మెయింటెనెన్స్ నిధులు రూ.1867 కోట్ల పనుల పురోగతిపైనా వారు చర్చించారు. గ్రామపంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, రాబోయే రెండు ఆర్థిక త్రైమాసికాలకు సంబంధించిన నిధులపై పర్యవేక్షణకు ఆదేశాలిచ్చారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి సందీప్ సుల్తానియా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

'కవ్వాల్' రిజర్వు నుంచి గ్రామాలను తరలించండి

- అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టు నుంచి గ్రామాల తరలింపును వేగవంతం చేయాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. రక్షిత అటవీ ప్రాంతాలు, పులుల ఆవాసాలను మరింతగా అభివృద్ధి పరచడం కోసం అడవుల్లో మనుషులు, పెంపుడు జంతువులను తగ్గించటమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. అరణ్యభవన్‌లో శుక్రవారంనాడామె ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

టైగర్ రిజర్వు నుంచి గ్రామాల తరలింపు ప్రక్రియను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రతిపాదించిన రెండు గ్రామాల (రాంపూర్, మైసంపేట) పునరావాసం ఒక మోడల్ గా ఉండాలనీ, మిగతా శాఖలతో క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని పనులు పూర్తిచేయాలన్నారు. అన్ని హరితవనాల్లో వందశాతం పచ్చదనం పెంచేలా పెద్ద మొక్కలు నాటాలన్నారు. కోటీ ఎనభై లక్షల మొక్కలు నాటడం లక్ష్యంకాగా ఇప్పటిదాకా సుమారు కోటి మొక్కలు నాటినట్టు అధికారులు తెలిపారు.

మిగతా ఎనభై లక్షల మొక్కలను వచ్చే ప్లాంటేషన్ సీజన్‌లో దశలవారీగా పూర్తి చేయాలని సూచించారు. హరితనిధి నిధుల ద్వారా అభివృద్ధి చేస్తున్న సెంట్రల్ నర్సరీల పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వచ్చే సీజన్ కల్లా అన్ని నర్సరీల ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు.



అధికారులతో సమీక్షిస్తున్న శాంతికుమారి

అర్బన్ ఫారెస్ట్ పార్కులకు అన్ని వర్గాల నుంచి మంచి ప్రశంసలు వస్తున్నాయనీ, మొత్తం 109 పార్కుల్లో 55 పూర్తికాగా, మరో 54 వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పూర్తయిన ఫారెస్ట్ పార్కులను ప్రజల ఆరోగ్య సందర్శనకు, విద్యార్థులకు పర్యావరణ జ్ఞానం పెరిగేలా జిల్లా అటవీ అధికారులు, సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అదనపు పీసీసీఎఫ్ వినయ్‌కుమార్, డీసీఎఫ్ శాంతారామ్, ఓఎస్డీ శంకరన్, కన్సల్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన చిన్నారి మృతి

- కిడ్నాప్ చేసి చంపారని కుటుంబసభ్యుల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్‌నగర్ ఎన్‌టిఆర్ నగర్ కాలనీలో గురువారం అదృశ్యమైన చిన్నారి అనుమానాస్పద స్థితిలో శుక్రవారం చెరువులో శవమై తేలింది. చిన్నారి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎన్‌టిఆర్‌నగర్ కాలనీకి చెందిన నరేష్, తన భార్య లక్ష్మి, కుమారుడు, ఇద్దరు కూతుర్లతో కలిసి నివసిస్తున్నాడు. చిన్న కుమార్తె ఇందు(10)ను దమ్మాయిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం తన తండ్రి వదిలిపెట్టి వెళ్లాడు. స్కూలు ప్రాంగణంలో ఆడుకుంటానని స్నేహితులకు చెప్పి తరగతి గది నుంచి ఇందు బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దాంతో చిన్నారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడిన పోలీసులు.. బాలిక ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో అంబేద్కర్‌నగర్ చెరువులో చిన్నారి మృతదేహం లభ్యమైంది. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

కుటుంబసభ్యుల ఆందోళన

పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. అయితే, తమకు న్యాయం చేయాలంటూ దమ్మాయిగూడ ప్రధాన చౌరస్తా వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాసంఘాల నాయకులు నిరసనకు దిగారు. బాలికను కిడ్నాప్ చేసి హత్య చేశారని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ గంజాయి సేవించే ఆగంతకుల పనేనని ఆరోపించారు.

BEFORE THE XIV COURT OF SMALL CAUSES AT CHENNAI
E.A.No. 4 of 2022
In
E.P.No. 626 of 2020
In
R.C.O.P.No. 1226 of 2018

1. J. Suseela, W/o. M. Jagannathan, Door No.30, Thambiah Road, West Mambalam, Chennai-600033.
2. Mrs. A. Dhanalakshmi, W/o. N. Arivazhagan, No.2, Chakrapani Street, West Mambalam, Chennai - 600033.

: Petitioners/Decree Holders/Petitioners

/Vs/

M/s.Techtran Ophthalmics Private Limited Represented by its authorized signatory, Mr. K.V. Raju, Survey No. 545, Bonthapalli Village, Jinnaram Mandal, Medak District, Telangana - 502319.

:Respondent/Judgment Debtor/Respondent

To

M/s. Techtram Ophthalmics Private Limited, Represented by its authorized Signatory, Mr. K.V.Raju, Survey No. 545, Bonthapalli Village, Jinnaram Mandal, Medak District, Telangana - 502319.

In the above application E.A.No. 4 of 2022, filed praying to direct you the Judgment Debtor to take delivery of the materials/articles as detailed in the schedule to the petition, failing which to direct sale of the said materials and to direct remittance of the sale proceeds into the Hon'ble Court to the credit of E.P.No. 626 of 2020, notice to you returnable on 3.1.2023 has been ordered by the Hon'ble Court. You are to appear in person or through counsel at 10.30 a.m. on 3.1.2023, when E.A.No. 4 of 2022 in E.P.No. 626 of 2020 comes up for hearing before the Hon'ble XIV Court of Small Causes, Chennai, failing which the application E.A.No. 4 of 2022 will be heard and decided in your absence.

V.G. SURESH KUMAR & D. BHAKTAVACHALA BABU
COUNSEL FOR PETITIONERS
No.104, Additional Law Chambers, High Court, Chennai.600104

ఉద్యమాలతో పునర్‌వైభవం

- రాష్ట్రంలో బిజెపిని తరిమికొట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి సిపిఎంకు పునర్ వైభవం తీసుకురావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సిపిఎం వరంగల్ జిల్లా కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఉర్సుగుట్ట ప్రాంతంలోని రామ నరేందర్ భవన్‌లో శుక్రవారం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలుగంటి రత్నమాల అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, తమ్మినేని హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. దేశంలో కులాల, మతాల వారీగా చిచ్చులు పెట్టి ప్రజల మధ్య ఆగాధం సృష్టిస్తున్న బిజెపిని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు. ,

కమ్యూనిస్టుల బలం ఏంటో తెలిసే ముఖ్యమంత్రి కెసిఆర్ మన మద్దతు తీసుకొని మునుగోడులో గెలిచారని గుర్తుచేశారు. తెలంగాణలో పేద ప్రజల అవసరాలను సిఎం దృష్టికి తీసుకువెళ్లామని, ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు వేసుకున్న ప్రతి ఒక్క గుడిసెకు పట్టాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిఎంను కోరగా సానుకూలంగా స్పందించినట్టు తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున భూ పోరాటాలు జరుగుతున్నాయని అభినందించారు. సిద్దిపేటలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలు, ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

దేశం కమ్యూనిస్టుల వైపు చూస్తోంది : నాగయ్య

ప్రధాని మోడీ అధికారంలోకి రాకముందు ఎన్నో మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని నాగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్ల డబ్బు పంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చాక అదే నల్ల డబ్బును పోగుచేసుకునేందుకు కార్పొరేట్లకు మార్గం మరింత సుగమం చేశారని మండిపడ్డారు. బతకలేనంతగా నిత్యావసర ధరలు పెంచి దోచుకుంటున్నారని, అందుకే ప్రజల చూపు కమ్యూనిస్టుల వైపు ఉందని తెలిపారు. వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మన్న, కుమారస్వామి, సింగారపు బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మాలోతు సాగర్, ఆరూరి కుమార్, సాయన్న, శ్రీధర్, స్వామి, వెంకన్న, గుజ్జుల ఉమా, బొల్ల సాంబయ్య, అక్కినేపల్లి యాదగిరి, ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్రపతిని..

అఖిలపక్షంతో కలవడానికి సిపిఎం సిద్ధం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఈ నెల 28న భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్రపతి మూర్మును కలిసి స్థానిక సమస్యలు విన్నవించడానికి సిపిఎం సిద్ధంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వహించిన నిర్లక్ష్యాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకు వెళ్లడం నియోజకవర్గ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలపై ఉందని, ఆ బాధ్యతతో సిపిఎం కూడా కలుస్తుందని వివరించారు. ఈ విషయమై సంబంధిత అధికారులను సంప్రదిస్తామని తెలిపారు. ముఖ్యంగా భద్రాచలంలో ఉన్న ప్రధాన సమస్యలైన ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో కలపాలని, భద్రాచలం అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపులు సక్రమంగా ఉండాలని, దేశవ్యాప్తంగా సందర్శకులు భద్రాచలంకి నేరుగా చేరుకునేలా పాండురంగాపురం రైల్వే లైన్ సారపాక వరకు పొడిగించాలని కోరతామన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, ఇప్పటి వరకు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని, గుడి అభివృద్ధికి నిధులు, రామాయణం సర్క్యూట్లో భాగంగా భద్రాచలాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు జరపాలని తదితర ప్రధాన డిమాండ్లతో రాష్ట్రపతిని కలవనున్నట్టు తెలిపారు. ఈ ప్రయత్నానికి స్థానిక శాసనసభ్యులు కూడా బాధ్యత వహించి అన్ని పక్షాలను కలుపుకొని రాష్ట్రపతిని కలిసే బాధ్యత తీసుకోవాలని సిపిఎం కోరుతుందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలానికి ఉన్న పెను ముప్పును రాష్ట్రపతి దృష్టికి తీసుకు వెళ్లడం ద్వారా రెండు రాష్ట్రాల్లో ఉన్న సమస్యలను కేంద్రం సమన్వయం చేయటానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. తద్వారా భద్రాచలానికి మేలు జరుగుతుందని, దక్షిణ అయోధ్యగా ఉన్న భద్రాచలాన్ని, రామున్ని రాష్ట్రపతి సందర్శించడం మంచిదేనని తెలిపారు. పలు సమస్యలపై ఇచ్చే వినతిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి రాష్ట్రపతి పూనుకోవాలని సిపిఎం కోరుతుందని తెలిపారు.

జర్నలిస్టులతో ఉద్యమ సంబంధం

- సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జర్నలిస్టులతో తనది ఉద్యమ సంబంధమనీ, రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో తెలంగాణ జర్నలిస్టుల కృషిని గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్ల నిధిని ఏర్పాటు చేసిందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. మీడియా అకాడమీ ద్వారా జర్నలిస్టులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటూ వస్తున్నదనన్నారు. అక్రిడిటేషన్లు సహా జర్నలిస్టులకు అందాల్సిన అన్ని సౌకర్యాలను అందిస్తున్నదని, ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నామని సీఎం కేసిఆర్ గుర్తు చేశారు. భారత రాష్ట్ర సమితి ఏర్పాటు సందర్భంగా అభినందనలు, తమ సంఘీభావం తెలిపేందుకు ఢిల్లీకి వచ్చిన మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, ఇతర జర్నలిస్టులతో సీఎం కేసిఆర్ రెండోరోజు సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా జర్నలిస్టులు పలు అంశాలను సీఎం దష్టికి తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన సీఎం కేసిఆర్, ఇంకా ఏవైనా సమస్యలుంటే పరిస్థితులను బట్టి చర్చించి పరిష్కరించుకుందామన్నారు. జర్నలిస్టు విషయాలపై సమన్వయం చేయాలని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను సీఎం కేసిఆర్ అదేశించారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని శుక్రవారం రాత్రి సిఎం కెసిఆర్ హైదరాబాద్ చేరుకున్నారు.

మైక్రోసాఫ్ట్ వచ్చాకే హైదరాబాద్‌లో ఐటి విప్లవం

- చంద్రబాబు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో 20 ఏళ్ల క్రితానికి, ఇప్పటికీ పోల్చుకుంటే ఊహకందని మార్పు ఉందని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు అన్నారు. ఐటి, బయోటెక్ రంగాల్లో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించిందని గుర్తు చేశారు. ఇండియన్ బిజినెస్ స్కూల్ (ఐఎస్‌బి) ద్విదశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా హైదరాబాద్ ఐఎస్‌బీ విషయంలో చేసిన కృషిని ఆయన వివరించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధి కోసం ఎలా కష్టపడ్డారో తెలియజేశారు. "మహతీర్ మహమ్మద్ విజన్ 2020 గురించి చెప్పారు..ప్రమత్‌రాజ్ సహాయం తీసుకోమని సలహా ఇచ్చారు. ఆయన చెప్పిన మేరకే విజన్ 2020 రూపొందిందని' తెలిపారు. విజన్ 2020 అన్నప్పుడు కొందరు 420 అని ఎగతాళి చేశారనీ, నేడు ఆ కళ సాకారమైందని అభిప్రాయపడ్డారు. విజన్ 2020తో ప్రారంభించిన వ్యవస్థలు ఇప్పుడు ఉజ్వలంగా ఉన్నాయని చెప్పారు. 11 ఏండ్ల క్రితం నాటిన చెట్టులా ఐఎస్‌బీ కూడా వృద్ధి చెందిందని వివరించారు. 20 ఏళ్ల క్రితం ఇక్కడ సెంట్రల్ వర్సిటీ ఒక్కటే ఉండేది..అమెరికా వెళ్లి అనేకమంది అగ్రశ్రేణి ఐటీ కంపెనీల సిఇఒలను కలిశాం..మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌ను పది నిమిషాలు సమయం ఇవ్వాలని బతిమాలుకున్నాం..10 నిమిషాలు

అపాయింట్‌మెంటు కోరి 45 నిమిషాలపాటు ఆయనకు ఆయనకు వివరించాం..భారతీయులు గణితంలో స్వతహాగా ప్రతిభావంతులు. గణితం, ఇంగ్లీష్ కలిస్తే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ..ఇదే విషయం బిల్‌గేట్స్ చెప్పా..ఒక్క మైక్రోసాఫ్ట్ తీసుకొస్తే దానివెనుక అనేక సంస్థలు వస్తాయని అప్పటి ఆలోచన. చైన్నై ముంబయి..బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి వచ్చాకే హైదరాబాద్‌ను ఎంపిక చేసుకున్నారని చెప్పారు. చాలా శ్రమించాకే హైదరాబాద్‌లో ఐఎస్‌బీ పెట్టాలన్న కల సాకారమైందనీ, పారిశ్రామికవేత్తలను సంతృప్తిపరిచి ఐఎస్‌బీని ఇక్కడికి తెచ్చాం. మైక్రోసాఫ్ట్ వచ్చాకే హైదరాబాద్‌లో ఐటీ విప్లవం ఊపందుకుందనీ, పైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నెలకొన్నాయని ఈ సందర్భంగా వివరించారు.

వికారాబాద్ వీధుల్లో సైకో వీరంగం

- సైకోను కట్టేసి దేహశుద్ధి చేసిన స్థానికులు
- అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో శుక్రవారం ఒక సైకో హల్‌చల్ చేశాడు. అడ్డు వచ్చిన వారిపై కారణం లేకుండా ఇనుపరాడ్, తాపీ, రాళ్లతో దాడి చేయడం మొదలు పెట్టాడు. దాదాపు పది మందికి గాయాలు కావడంతో చేసేదిమీ లేక, స్థానికులు ఆ సైకోను తాళ్లతో చేతులు, కాళ్లు కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఎక్కడ నుంచి వచ్చావని వివరాలు అడగగా.. కలకత్తా నుంచి వచ్చినట్టు హిందీలో సమాధానం ఇచ్చినట్టు తెలిపారు. ఈ ఘటనతో వెంకటేశ్వర కాలనీ ప్రజలు భయంతో ఇండ్లలోకి వెళ్లి తలుపులు వేసుకున్న పరిస్థితి ఏర్పడింది. పోలీసు వివరాల ప్రకారం.. బతుకు దెరువు కోసం కొల్‌కత నుంచి వచ్చిన సమన్ అనే వ్యక్తి దినసరి కూలీగా పనిచేస్తూ, జీవనం సాగిస్తున్నాడని, శుక్రవారం ఉదయం నుంచి మద్యం తాగడంతో మత్తులో సైకోలా ప్రవర్తించినట్టు ప్రాథమిక విచారణలో తెలినట్టు పోలీసులు తెలుపుతున్నారు. వైద్య పరీక్షల అనంతరం పూర్తిస్థాయిలో నిర్ధారణకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

చిన్నారి ఇందు మృతిపై విచారణ జరపాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్ జిల్లా పరిధిలోని దమ్మాయిగూడకు చెందిన చిన్నారి ఇందు అనుమానస్పద మృతిపట్ల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం ప్రతినిధి బృందం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి దమ్మాయిగూడ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ చిన్నారి మృతి ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలనీ, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు, ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు చిన్నారులపై, మహిళలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయనీ, వాటిని అరికట్టడంలో పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇందు మృతి చాలా అనుమానాలకు తావిస్తున్నదని తెలిపారు. పాప శరీరం, ముఖంపై గాయాలున్నట్టుగా తెలిసిందనీ, మృతికి కారణమైన అంశాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఆ గ్రామ పరిసర ప్రాంతాల్లో గంజాయినీ,అమ్మకం దార్లను అరికట్టాలని సంబంధిత పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి, సహాయ కార్యదర్శి వినోద, నాయకులు సఫియా, మాధవి, భారతి, మణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాలువ నీటి వినియోగ సామర్థ్య పెంపునకు కమిటీ

- సభ్యుడిగా మురళీధర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలోని ప్రాజెక్టుల పరిధిలో ఉండే కాలువల్లో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక టాస్క్‌ఫోర్స్‌ను నియమించింది. దీనికి నేషనల్ బ్యూరో ఆఫ్ వాటర్ యూజ్ ఎఫిషీయెన్సీ కమిటీగా నామకరణం చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్‌కు గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జిఆర్ఎంబి) చైర్మెన్ సిన్హా అధ్యక్షత వహిస్తారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో కమిటీ సభ్యుడిగా రాష్ట్ర భారీనీటిపారుదల, ఆయకట్టు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి మురళీధర్‌ను సభ్యుడిగా కేంద్రం ఎంపిక చేసింది. ప్రాజెక్టుల పరిధిలోని కాలువల నీటి వినియోగసామర్థ్యాన్ని పెంచడానికి అవసరమైన అధ్యయనం చేసి కేంద్ర జలశక్తి శాఖకు నివేదికను అందజేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల, ఆయకట్టు శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

ఎఐకెఎస్ జాతీయ సహాయ కార్యదర్శిగా టి సాగర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 35వ జాతీయ మహాసభల్లో సహాయ కార్యదర్శిగా టి సాగర్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పి జంగారెడ్డి, కున్‌రెడ్డి నాగిరెడ్డి, బొంతు రాంబాబు, కందాల ప్రమీలను మహాసభ ఎన్నుకుంది.

కవిత్వాన్ని సామాన్యులకు చేర్చిన భీమన్న, కుందుర్తి

ప్రజాశక్తి - కల్చరల్

గ్రాంథిక భాష లో పద్య ప్రక్రియ రాజ్యమేలుతున్న తరుణంలో బోయి భీమన్న, కుందుర్తి ఆంజనేయులు కవిత్వాన్ని సామాన్యులు సైతం అర్థమయ్యే రీతిలో రాసి వారిదరి చేర్చిన సాహితీ ఉద్యమ కారుడని సిపిఐ జాతీయ నాయ కుడు నారాయణ అన్నారు. రవీంద్రభారతిలోని సాహిత్య అకాడమీ కార్యాల యంలో కుందుర్తి శత జయంతి ముగింపు, బోయి భీమన్న వర్ధంతిలను పురస్క రించుకుని వారికీ నివాళులు అర్పిస్తూ సమావేశం జరిగింది. నారాయణ మాట్లా డుతూ వచన క్షవితా ప్రక్రియ తెలంగాణా ప్రాంతంలో విస్తరణకు కుందుర్తి కారకులు అన్నారు. అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ మాట్లాడుతూ కుందుర్తి అభ్యుదయ భావలను భీమన్న దళిత వాదాన్ని సాహిత్యం తో ప్రచారం చేసారని ఇరు వురు సామాన్య ప్రజానీకానికి మేలు ఆకాంక్షించిన్న వారే నని వివరించారు. అకాడెమీ కార్యదర్శి బాలా చారి సాహితీవేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

సర్కారు బడులకు కాషాయరంగు

- విద్యార్థులు కోడిగుడ్డు తినొద్దంటూ ఆదేశాలు
- ఎస్ఎఫ్ఐ కర్ణాటక కార్యదర్శి వాసుదేవరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత కాదంటూ కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం చెప్తోందని ఎస్ఎఫ్ఐ ఆ రాష్ట్ర కార్యదర్శి వాసు దేవరెడ్డి అన్నారు. ఇది ఆయనను అవమానించడమేనని చెప్పారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఒయు)లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభకు హాజరైన వాసుదేవరెడ్డి ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

'మా రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక విద్యారంగం సర్వనాశనం అయ్యింది. ముఖ్యంగా ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేస్తోంది. 30 మంది కంటే తక్కువ విద్యార్థులున్న ప్రభుత్వ పాఠశాలలను మూసేయాలని చూస్తోంది. ఇది అమలు అయితే 35 శాతం గ్రామాల్లో సర్కారు బడి కనిపించదు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నెలకు రూ.100 చెల్లించాలంటూ చెప్తున్నారు. ఎందుకని అధికారులను అడిగితే ప్రభుత్వం వద్ద నిధుల్లేవని, మౌలిక వసతులు, నీళ్లు, మరుగుదొడ్ల కోసం ఇవ్వాలని చెబుతు న్నారు. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఉచిత విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఆ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోంది. భగత్‌సింగ్, అంబేద్కర్, మహాత్మాగాంధీ, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల చరిత్రను తొలగించి హెడ్గేవార్, వీడి సావర్కర్ వంటి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చింది. అయితే సిలబస్ కమిటీలో 11 మంది బ్రాహ్మణులు ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. ఆ కమిటీకి చైర్మెన్‌గా రోహిత్ చక్రతీర్ధ మహిళా వ్యతిరేకి. కులవ్యవస్థ మంచిదంటూ ప్రచారం చేస్తున్నారు. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కాదంటున్నారు. సర్కారు బడుల్లో అగ్రకులాల పిల్లలున్నందున కోడిగుడ్డు తినొద్దంటున్నారు. అయితే గుడ్డు తినని వారికి అరటిపండు, తృణధాన్యాలు ఇవ్వాలని చెప్తున్నాం. అనేక పోరాటాల తర్వాత గుడ్డు ఇస్తున్నారు. ప్రభుత్వ స్కూళ్ల భవనాలకు కాషాయరంగు వేస్తున్నారు. మౌలిక వసతులు కల్పించకపోయినా, టీచర్ల ఖాళీలను భర్తీ చేయకపోయినా ఇది మాత్రం చేస్తున్నారు. ఎందుకంటే త్వరలోనే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. సర్కారు బడులే పోలింగ్ కేంద్రాలుగా ఉంటాయి. ప్రజల మైండ్‌ను మార్చేందుకు కాషాయరంగు వేస్తున్నారు. విద్యలోకి హిందూత్వ ఎజెండాను, మనువాద భావజాలాన్ని తీసుకెళ్తున్నారు. పాఠశాలల్లో భగవద్గీతను పఠనం చేయి స్తున్నారు. హిజాబ్ వంటి వివాదాన్ని సృష్టించి హిందూ, ముస్లిం విద్యార్థులను విభజించారు. విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగరేయాల్సిందిపోయి కాషాయజెండాను ఎగరేశారు.

అంబేద్కర్ ఎస్సి, ఎస్టి హాస్టళ్లకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పేరు పెడుతున్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సైకిళ్లు ఇవ్వడం లేదు. ప్రయివేటు విద్యా రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇస్తున్నారు. ప్రయివేటు కాలేజీలకు అటానమస్ హోదా ఇస్తున్నారు. నాలుగేళ్లుగా హంపీ యూనివర్సిటీలో ఎస్సి, ఎస్టి రీసెర్చ్ స్కాలర్లకు ఫెలోషిప్ ఇవ్వలేదు. విద్యార్థులు పోరాడితే కేసులు పెట్టి అణచివేస్తు న్నారు. ప్రభుత్వ వర్సిటీలకు నిధులివ్వడం లేదు. ఇంకోవైపు సంస్కృత వర్సిటీకి రూ.150 కోట్లు కేటాయించారు. జ్యోతిష్యశాస్త్రాన్ని బోధించడం కోసం బెంగుళూరులో చాణక్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఇపి అమలు అయితే ప్రభుత్వ డిగ్రీ, పీజీ కాలేజీలు సగం మూత పడే ప్రమాదముంది. విద్యార్థులు ఫలితాలు చూసు కోవాలన్నా, మెమో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నా రూ.150 చొప్పున కట్టాలి. మంత్రి సిఎన్ అశ్వథ్‌నారాయణ్ డిజిటల్ విధానాన్ని ఆయన బినామీకి అప్పగించారు. దానివల్ల కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఇలా బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తోంది అని వాసుదేవరెడ్డి చెప్పారు.

కొండెక్కిన గుడ్డు

- డజన్ ధర రూ.78.. సింగిల్ గుడ్డు రూ.7
- విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలపై ప్రభావం
- ఆసుపత్రుల్లో రోగులకూ గుడ్డు కరువు
- ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు తగ్గిన గిరాకీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కోడిగుడ్డు ధర కొండెక్కింది. పౌల్ట్రీ గేట్ వద్ద మండిపడుతున్న గుడ్డు ధర రిటైల్ షాపు వద్ద మరింత ప్రియమైంది. ఆమాంతం ఒకేసారి గుడ్డు ధర పెరగడంతో ఆహారంలో గుడ్డు వినియోగం తగ్గిపోయింది. ధరల భారంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో విద్యార్థులు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు ఇవ్వాల్సిన గుడ్లనూ తగ్గించేశారు. సామాన్యుల పౌష్టికాహారమైన గుడ్డు వారికి అందని ద్రాక్షైంది.

వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల వింత వైరస్ ప్రభావంతో కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడం, తుపాన్ ప్రభావంతో కోళ్లు వేల సంఖ్యలో చనిపోవడంతో గుడ్ల ఉత్పత్తి పడిపోయింది. మార్కెట్ అవసరాల మేరకన్నా గుడ్ల ఉత్పత్తి పడిపోవడం, కోళ్లు చనిపోవడంతో ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు పౌల్ట్రీ యజమానులు గుడ్ల ధరలను పెంచేశారు. ఫారం గేట్ వద్దనే గుడ్డు ధర రూ.6.30 ఉండటంతో రిటైల్ మార్కెట్ వద్ద ఆ ధర రూ.7 దాటింది. ప్రస్తుతం మార్కెట్‌లో కోడి గుడ్ల ధరలు మండిపోతున్నాయి. లేయర్ కోళ్ల ఫారాలు పెద్ద పెద్ద కంపెనీలకే ఉన్నాయి. అక్కడక్కడ స్థానికంగా రైతులు కూడా లేయర్ పౌల్ట్రీలను నడుపుతున్నారు. కోళ్లు పెద్ద సంఖ్యలో చనిపోవడం వల్ల గుడ్ల ధరలు పెరిగినా లాభం ఏమి లేదని పౌల్ట్రీ యజమాని గంప శ్రీను తెలిపారు.

రిటైల్ ధర రూ.7 పైనే

ఫారం గేట్ వద్ద డజన్ గుడ్ల ధర రూ.78 ఉంది. అంటే ఒక్క గుడ్డు ధర రూ.6.50 పలుకుతుంది. అక్కడి నుంచి హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల చేతులు మారి వినియోగదారుడికి చేరే సరకి గుడ్డు ధర రూ.ఏడు పలుకుతుంది. సాధారణ పరిస్థితి ఉన్నప్పుడు ఒక గుడ్డు ధర రూ.ఐదు ఉండేది. ఆ తర్వాత రూ.ఆరుకు పెరిగింది. ఉన్నట్టుండి ప్రస్తుతం రూ.ఏడు ధర ఉండటంతో వినియోగంపై తీవ్ర ప్రభావం పడింది. డజన్ చొప్పున గుడ్లు కొంటే రూ.78 తీసుకుంటున్నారు. విడిగా కొంటే ఒకటి రూ.ఏడు పడుతుంది. మార్కెట్ అవసరాల మేరకు గుడ్ల ఉత్పత్తి ఒకేసారి తగ్గడం వల్లే ధరలు పెంచామని పౌల్ట్రీ యజమానులు పేర్కొంటున్నారు.

అంగన్వాడీ, హాస్టల్స్‌లో విద్యార్థులకు గుడ్డు బంద్

మార్కెట్‌లో కోడిగుడ్ల ధరలు విపరీతంగా పెరగడంతో అంగన్వాడీ, గురుకుల, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు ఉడకబెట్టిన గుడ్డు కరువవుతోంది. గురుకులాలకు కాంట్రాక్టర్ ద్వారా గుడ్లను సరఫరా చేస్తారు. సంక్షేమ హాస్టల్స్‌లో వార్డెన్లు కొనుగోలు చేస్తారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, బాలింతలు, గర్భిణుల కోసం ఇచ్చే గుడ్లనూ కాంట్రాక్టర్లే సరఫరా చేస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.ఏడు ఉన్నందున తాము సరఫరా చేయలేమని చేతులెత్తేస్తున్నారు. కొందరు అధిక ధర ఉన్నా సరఫరా చేస్తున్న పరిస్థితి ఉంది. సంక్షేమ హాస్టల్స్‌లో వారంలో మూడు రోజులు గుడ్డు పెడతారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 3730 అంగన్వాడీ కేంద్రాల్లో 20 లక్షల మంది పిల్లలున్నారు. వెయ్యి మంది వరకు బాలింతలు, గర్భిణులు నమోదైన్నారు. వీరందరికీ గుడ్లు ఇవ్వడం తగ్గించే పరిస్థితి ఉంది. అదే విధంగా సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కలిపి 201 సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. వీటిల్లో 23 వేల మంది విద్యా ర్థులు వసతి పొందుతున్నారు. వీరికి వారంలో మూడ్రోజుల పాటు గుడ్డు పెడతారు. ప్రస్తుత వారంలో రెండ్రోజులు గుడ్డు పెట్టలేదు. గురుకులాల్లోనూ మరో 15 వేల మంది విద్యార్థులకు ఇచ్చే గుడ్డును తగ్గించే అవకాశముందని హాస్టల్స్ వార్డెన్స్‌పేర్కొంటున్నారు.

ఆస్పత్రుల్లో రోగులకు గుడ్డే పౌష్టికాహారం

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇన్‌పేషెంట్లుగా ఉన్న వారందరికీ ప్రతి రోజూ రెండు పూటల భోజనంలో విధిగా ఉచికించిన గుడ్డు ఇస్తారు. రోగులు త్వరగా కోలుకునేందుకు అవసరమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఇస్తున్న గుడ్డును క్యాటరింగ్ కాంట్రాక్టర్ తగ్గిస్తున్నారు. మూడు జిల్లాల్లో ఏరియా, కమ్యూనిటీ ఆస్పత్రులతో పాటు జిల్లా కేంద్ర ఆస్పత్రుల్లో ఉన్న బెడ్స్‌కు మించి రోగులుంటున్నారు. 1500 మంది వరకు రోజూ ఇన్‌పేషెంట్లుగా ఉంటున్నారు. వీరికి రోజుకు మూడు వేల గుడ్ల చొప్పున పెట్టాలి. సదరు కాంట్రాక్టర్లు ఇప్పటికే మెనూ ధరలు పెంచలేదంటూ నాణ్యతలేని ఆహారం పెడుతున్నారు. గుడ్ల ధరలు పెరగడంతో ఒక పూటే గుడ్డు ఇస్తున్న పరిస్థితి ఉంది.

గణనీయంగా పడిపోయిన గుడ్డు వినియోగం

ధరలు పెరగడంతో గుడ్డు వినియోగం బాగా తగ్గింది. గుడ్డు పౌష్టికాహారం కావడంతో సంపన్నులు మొదలు సామాన్యుల ఇళ్లల్లోనూ నిత్యం వినియోగిస్తున్నారు. పిల్లలు, అనారోగ్యం పాలైన వాళ్లకు విధిగా పెడుతుంటారు. అలాగే గుడ్డుతో చేసే వంటకాలు అనేకం కావడంతో రోజువారి వినియోగం బాగా ఉండేది. వారం రోజులుగా గుడ్ల ధరలు మండుతుండటంతో సామాన్యులు రోజువారి వినియోగం తగ్గించుకున్నారు. ఈ మేరకు గ్రామాలు, పట్టణాల్లోనూ రోజువారి కోడిగుడ్ల విక్రయాలు గణనీయంగా పడి పోయాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. అదే విధంగా పాస్టఫుడ్ సెంటర్లలో ఎగ్‌ఫ్రైడ్‌రైస్, ఎగ్‌బజ్జి, ఎగ్‌బొండా, ఎగ్‌కర్రీ, ఎగ్‌పఫ్, ఆమ్లేట్, బాయిల్డ్ ఎగ్ వంటి అమ్మకాలూ బాగా పడిపోవడంతో వ్యాపారాలు నడుస్తులేవని పలువురు వాపోతున్నారు. రూ.10 రెండు కోడిగుడ్లు వచ్చేది పోయి ప్రస్తుతం ఒకటే వస్తున్నందున రోజువారి వినియోగం కూడా రెండు గుడ్లకు బదులు ఒకటే వాడుతున్నట్టు నాగమణి అనే గృహిణి తెలిపారు.

ధరలు పెరిగినా గుడ్డు ఇవ్వాలి: మంగ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు

కోడిగుడ్డు ధర పెరిగింది. అయినా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు ఇచ్చే గుడ్డు ఇవ్వాలి. అంగన్వాడీ సెంటర్లలో అందించేది పౌష్టికాహారం. అందులో గుడ్డు ముఖ్యమైనది. అందుకే ప్రభుత్వం ఆమేరకు అదనపు చార్జీలు చెల్లించాలి. గర్భిణులు, బాలంతలకు గుడ్డు పౌష్టికారంగా ఎంతో ఉపయోగపడుతుంది.